సైబర్ మోసాలపై అవగాహన ఉండాలి

● ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ మీనా

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ మీనా

సూర్యాపేట సిటీ, ఫిబ్రవరి 8 : సైబర్ మోసాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ మీనా అన్నారు. సైబర్ జాగరుకత- దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, సూర్యాపేట పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాల నివారణపై అవగాహన కల్పించి మాట్లాడారు. సైబర్ మోసాల బారి నుంచి తప్పించుకోవాలంటే అవగాహన ఒక్కటే మార్గమన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కాల్ కానీ లేదా NCRB (https://www.cybercrime.gov.in) పోర్టల్‌లో రిజిస్టర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ కుశలవ, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేశ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

● డీఎస్పీ ప్రకాశ్

కోదాడ రూరల్ : రోడ్డు నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కలిగిస్తున్న డీఎస్పీ ప్రకాశ్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 8 : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడుపాలని డీఎస్పీ ప్రకాశ్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు, ఎస్ఐలు యాదవేందర్‌రెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రోడ్డు భద్రతా నియమాలు ప్రతి వాహనదారుడు తప్పక పాటించాలని ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. సైబర్ క్రైమ్, ఓటీపీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్, మొబైల్ దొంగతనాలు, గంజాయి, డ్రగ్స్ తదితర సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

మానవాళి అభివృద్ధికి సైన్స్ దోహదం

● రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి అబ్జర్వర్ వెంకటేశ్వర్‌రావు

విజేతలతో అధికారి వెంకటేశ్వర్‌రావు

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 8 : మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహద పడుతుందని తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి అబ్జర్వర్ వి.వెంకటేశ్వర్‌రావు అన్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్‌పై అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చిత్రలేఖనం, పాటలు, ఉపన్యాసం, కవితల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు పథకాలతో ప్రజలకు ఒరిగేదేమి లేదు

● మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

తుంగతుర్తి, ఫిబ్రవరి 8 : కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలతో ప్రజలకు ఒరిగేదేమి లేదని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం పల్లెకు పోదాం పదండి కార్యక్రమంలో భాగంగా ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణాలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు అమలు కావాలంటే రాష్ట్రం అప్పుల కుప్పగా మారక తప్పదన్నారు. భువనగిరి బీజేపీ ఎంపీగా బరిలో ఉంటానని అందరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ, మండల అధ్యక్షులు గాజుల మహేందర్ పాల్గొన్నారు.

కరాటేలో ఉచిత శిక్షణ

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 8 : అక్షర ఫౌండేషన్, షీ టీమ్, ఎస్ఆర్‌కే కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి ఉచిత కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రామ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణను జిల్లా కేంద్రంలోని ఏవీఎం పాఠశాలలో ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఆసక్తి గల బాల బాలికలు, యువతులు పేరు నమోదుకు 9573263625 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, MOHAMMED ANIF, S/o. MOHAMMED ASHAM ALI, R/o. H.No. 1-3-433/2, Banjarahills, Bhongir have change my name to Mohammed Haneef, S/o. Mohammed Hasham Ali for all future purposes.

PLOT FOR SALE
★సూర్యాపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: 7386961090
NTW-323257

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లిఖితలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్గపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరు : 9182777638

రుణాల మంజూరులో బ్యాంకర్లు ముందుండాలి

● పంట రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నాబార్డు వార్షిక ప్రణాళిక బుక్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, ఫిబ్రవరి 8 : రుణాల మంజూరులో బ్యాంకర్లు ముందుండాలని, పంట రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డీసీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అధికారులు అర్హులైన రుణ లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. జిల్లాలో 3,600 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు అవుతుందని, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు పంట రుణాలు అందించాలని సూచించారు. ఈ క్రమంలో త్వరలో రైతులు, బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఉద్యాన అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలు రూ.2,614.67 కోట్లు లక్ష్యం కాగా 9 నెలల్లో ఇప్పటికే రూ.2,567.55 కోట్ల రుణాలు అందించి 98 శాతం వృద్ధి సాధించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ టర్మ్ లోన్స్ లక్ష్యం రూ.1,363.93 కోట్లు కాగా ఇప్పటివరకు లక్ష్యానికి మించి రూ.1,416.43 కోట్ల రుణాలు అందించి 103.85 శాతం వృద్ధి సాధించినట్లు చెప్పారు. మొత్తంగా వ్యవసాయ రుణాల్లో రూ.3,978.6 కోట్లు లక్ష్యం కాగా రూ.3,983.98 కోట్ల రుణాలు రైతాంగానికి అందించి మొత్తంగా 100.14 శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు రూ.457.47 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.802.2 కోట్ల రుణాలు అందజేసి 175.36 శాతం వృద్ధి సాధించినట్లు వెల్లడించారు. ఇతర సెక్టార్లలో రూ.377.59 కోట్ల లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.1,294.06 కోట్లతో రుణాలు అందించినట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించే దిశగా రూ.589.52 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.526.58 కోట్ల రుణాలు అందజేశామని, 89 శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు. సమావేశంలో వివిధ బ్యాంకుల ద్వారా అందించిన రుణాలపై బ్యాంకు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. తదుపరి 2024-25 సంవత్సరానికి నాబార్డు వార్షిక ప్రణాళిక బుక్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఆర్‌బీఐ ఎల్‌డీఓ వైభవ్ వ్యాస్, ఎస్‌బీఐ ఎంజీఎం జ్యోతి, నాబార్డు జీఎం సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏజీఎం అశలత, పీడీ కిరణ్ కుమార్, ఏడీఏ రామారావునాయక్, జీఎం పరిశ్రమలు తిరుపతయ్య, డీఈఓ అశోక్, సంక్షేమ అధికారులు జ్యోతి పద్మ, మాధవ రెడ్డి, శంకర్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

గడువులోపు సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై చర్యలు

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ నెల 29 లోపు సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వని మిల్లర్లపై చర్యలకు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డితో కలిసి కస్టమ్ మిల్లింగ్ రైస్‌పై సివిల్ సప్లై అధికారులు, మిల్లర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంఆర్ బియ్యం అందించడంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నెల 29 వరకు ప్రభుత్వం గడువు విధించిందని, ఈలోపు పెండింగ్ బియ్యం ఎఫ్‌సీఐకి అందించాలని సూచించారు. 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో 88 శాతం సీఎంఆర్ లక్ష్యం అందుకున్నామని, మరో 12 శాతం మాత్రమే పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7 మిల్లుల్లో పెండింగ్ అధికంగా ఉన్నదని, వాటిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లై మేనేజర్ రాంపతినాయక్, మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు సోమనర్సయ్య, మిల్లర్లు పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత

నందికొండ, ఫిబ్రవరి 8 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలను ఎన్ఎస్‌పీ అధికారులు గురువారం నిలిపివేశారు. తాగునీటి అవసరాలకు ఎడమ కాల్వకు జనవరి 31న నీటిని వదులగా.. ఫిబ్రవరి 8 వరకు 34,809 క్యూసెక్కుల (3 టీఎంసీలు) నీటిని విడుదల చేశామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం నీటి విడుదల, నిలుపుదల చేపడుతున్నామని ఎన్ఎస్‌పీ అధికారులు తెలిపారు.

మోడల్ స్కూల్ అడ్మిషన్లకు గడువు పెంపు

నాగారం, ఫిబ్రవరి 8 : మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గడువును ప్రభుత్వం ఈ నెల 22 వరకు పొడిగించినట్లు పనునూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కుంట రమేశ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి, ఫిబ్రవరి 8 : ఆరోగ్యవంతమైన జీవనానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా చేపట్టిన పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామచంద్రాపురం, రత్నపురం, రామారం, రాజానాయక్‌తండాలో వీధులను శుభ్రం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్ : సీడబ్ల్యూసీ వేర్‌హౌజ్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హమాలీలు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 8 : ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో సీడబ్ల్యూసీ హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ పిలుపునిచ్చారు. గురువారం సీడబ్ల్యూసీ వేర్‌హౌజ్ మేనేజర్ జి.వెంకన్నకు సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్‌లుగా విభజించి అనాదిగా పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. సీడబ్ల్యూసీ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అదాని సంస్థలకు ప్రైవేట్ గోదాంలను అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ హమాలీ యూనియన్ అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు నరిగె జానయ్య, సెక్రటరీ శేషగాని సైదులు, మేస్త్రీలు అలదాసు శ్యామ్, మొగిలి లింగయ్య, శొంటి వెంకన్న, నూనవత్ శంకర్, నకిరేకంటి పరమేశ్ పాల్గొన్నరు.

మోతె : కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు రవిచంద్ర, వెంకటేశ్, కాంపాటి శ్రీను, నాగమణి పాల్గొన్నారు.

చిలుకూరు : గ్రామీణ భారత్ బంద్‌కు సీపీఐ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బేతవోలు గ్రామంలో పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

లైంగికదాడి యత్నం కేసులో యువకుడికి మూడేండ్ల జైలు

సూర్యాపేట లీగల్, ఫిబ్రవరి 8 : లైంగిక దాడికి ప్రయత్నించిన కేసులో దోషిగా తేలిన యువకుడికి న్యాయస్థానం మూడేండ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేటకు చెందిన కందిమల్ల ఈశ్వర్(21) ప్రేమిస్తున్నానంటూ ఓ బాలిక వెంటబడ్డాడు. 4 అక్టోబర్,2022న బాలిక కిరాణ దుకాణానికి వెళ్లి వస్తుండగా బైక్‌పై అడ్డగించి చేయి పట్టుకుని ఇబ్బంది పెట్టాడు. జరిగిన విషయం కుటుంబ సభ్యులకు తెలుపగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ సైదులు అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో ఈశ్వర్ దోషిగా తేలడంతో సూర్యాపేట అత్యాచార నిరోధక న్యాయస్థానం న్యాయమూర్తి ఎన్.అమరావతి మూడేండ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారు.

కీతవారిగూడెం శివాలయం నూతన కమిటీ

గరిడేపల్లి, ఫిబ్రవరి 8 : మండలంలోని కీతవారిగూడెంలో గల పార్వతీరామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పాలెల్లి సూరయ్య, ఉపాధ్యక్షుడు-చింతకాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి-తోడుపునూరి కృష్ణమూర్తి, కార్యదర్శి-మైలారిశెట్టి భద్రయ్య, సహాయ కార్యదర్శి-గుండు సైదయ్య, కోశాధికారి-జుట్టుకొండ చంద్రయ్య, ప్రధాన సలహాదారుడు-రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, గౌరవాధ్యక్షుడు-కొంగరి శ్రీనివాస్, సభ్యులుగా కోటయ్య, వెంకటరమణ, రామ్మూర్తి, రామయ్య, బాల్దూరి అంజయ్య, రేఖ సోమయ్య, కీత శ్రీనివాస్, ఉద్దోజు రమేశ్, తుమ్మల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 8 : నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల్లోని 18 జడ్పీ హెచ్ఎస్ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్, దాతల సహకారంతో ఉదయం, సాయంత్రం వేళల్లో అల్పాహారం అందజేస్తున్నారు. గురువారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి అల్పాహారం అందించగా ఎంఈఓ చత్రునాయక్ ప్రారంభించారు.

నేడు చౌటపల్లిలో పశు వైద్య శిబిరం

మఠంపల్లి, ఫిబ్రవరి 8 : మండలంలోని చౌటపల్లి పశు వైద్య కేంద్రంలో మై హోం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. పశువులకు వ్యాధి నిర్ధారణ చికిత్స, గర్భకోశ వ్యాధులకు చికిత్స, గొర్రెలు, మేకలకు మందుల పంపిణీ, పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు వెల్లడించారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ జయంతి

విద్యార్థులకు ప్యాడ్‌లు అందజేస్తున్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 8 : భారత మూడో రాష్ట్రపతి, దివంగత డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతిని గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.ఖాలేద్ అహ్మద్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి అనిత, ఆవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్, న్యాయవాది ఏడిండ్ల అశోక్, ఉపాధ్యాయులు ఖాజామియా, ముబీన్, రమణ పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బీజేపీ

● సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 8 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. కేరళలోని వామపక్ష ప్రజాస్వామ్య ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలు సరికావని, ఈ విషయంపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలన్నారు. గురువారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష ప్రభుత్వాలను ఏదోరకంగా ఇబ్బందులు పెట్టి అస్థిర పరిచేందుకు చూస్తుందని తెలిపారు. కేరళ గవర్నర్ బీజేపీకి ఏజెంట్‌గా పని చేస్తున్నాడని దుయ్యబట్టారు. కుటిల రాజకీయాలను మానుకోకుంటే బీజేపీకి ప్రజలు సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ

దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న మిర్యాలగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి

గరిడేపల్లి, ఫిబ్రవరి 8 : లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మండలంలోని దివ్యాంగులకు గరిడేపల్లిలో గురువారం ఉచితంగా బస్‌పాస్‌లను అందజేశారు. మిర్యాలగూడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఆర్.సంధ్యారాణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 50 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గంట రంగారెడ్డి, డిపో ఉద్యోగులు మాతంగి సోమయ్య, వెంగల్‌రెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

పుస్తె, మెట్టలు అందజేత

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 8 : సూర్యాపేటకు చెందిన నిరుపేద కుటుంబం దాచేపల్లి రఘుకుమార్,కవిత కుమార్తె గాయత్రి వివాహం కోసం సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పుస్తె, మట్టలు, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్‌గుప్తా మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 85 మంది నిరుపేద యువతులకు పుస్తె, మెట్టలు, వస్త్రాలు అందజేసినట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతంలోని కుటుంబాలకు చెందిన వారు వధువు పెండ్లి పత్రిక, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డుతో తమను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో దాతలు ఈట రామయ్య సోమలక్ష్మి, ఈగా సతీశ్ అనూష, ట్రస్ట్ సభ్యులు మిర్యాల శివకుమార్, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత, మొలుగూరి పద్మ, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలి

● కేజీకేఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న కేజీకేఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

నడిగూడెం, ఫిబ్రవరి 8 : కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర (కేజీకేఎస్) ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో కల్లుగీత కార్మికులు సేఫ్టీ మోకుపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పోలంపల్లి వెంకటేశ్వర్లు, మండవ పిచ్చయ్య, గోపయ్య, నర్సయ్య, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

● రాష్ట్ర ఆరోగ్య భారతి వైస్ ప్రెసిడెంట్ ఎన్‌సీ రంగాచార్యులు

గడ్డిపల్లి కేవీకేలో మాట్లాడుతున్న రంగాచార్యులు

గరిడేపల్లి, ఫిబ్రవరి 8 : ఆరోగ్యంగా ఉండేందుకు యోగా ఎంతగానో దోహదం చేస్తుందని ప్రముఖ ఆయుర్వేద వైద్య సేవా రత్న, రాష్ట్ర ఆరోగ్య భారతి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్‌సీ రంగాచార్యులు అన్నారు. గురువారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కేవీకేలో ఆరోగ్య, ఆహార, విహార, వ్యవహార యోగాపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం మనం ఎన్నో రకాల జబ్బులు, అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంలో యోగ ఎంతగానో ఉపయోగపడుత